పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# జనగణన--2027 శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 9:** 2027 జనగణన నిర్వహణకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ జి.ఆర్.ఠాగూరు తెలిపారు .మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసీల్దార్ జి.ఆర్ ఠాగూర్ అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ ,ఎంపీడీవో రాంబాబు,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొని జనగణన నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధానాలు వివరించారు.జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు కచ్చితమైన సమాచారం సేకరణపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటించాలని తహసీల్దార్ ఠాగూర్ సూచించారు.

# మాజీ సీఎం జగన్ ను కలిసిన బండారు రాజా



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 9:** జగ్గంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండారు రాజా, అత్తులూరి సాయిబాబు గురువారం తాడేపల్లి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు నిర్ణయం ప్రజలకు మేలు చేకూరుస్తుంది




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 9 :** సిఎం నారా చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సమీక్ష సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జుత్తుక నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ 2016కు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ చట్టం తీసుకురానున్నట్లు వెల్లడించారని చెప్పారు. ఈ నిర్ణయంతో సుమారు 1.37 లక్షల ఎకరాల ఈనం భూములకు 22- ఏ నుంచి విముక్తి లభించి, దాదాపు 75 లక్షల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేద ప్రజలకు ఎంతో మేలు చేసేలా ఉందని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అలాగే జగ్గంపేటలో డ్రైవర్స్ కాలనీ లబ్ధిదారులకు పెద్ద ఊరట లభించిందని తెలిపారు. కూటమి నాయకులు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ కాలనీవాసులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలను మొదటిసారిగా వెలుగులోకి తీసుకువచ్చిన బహుజన సమాజ పార్టీ అని ఈ విషయాన్ని గుర్తు చేశారు. లబ్ధిదారులందరినీ ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# డ్రైవర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్న కూటమి నాయకులు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 9:** జగ్గంపేట గ్రామపంచాయతీ పరిధిలో గత 20 రోజుల క్రితం డ్రైవర్ కాలనీ వాసులకు పట్టాలు రద్దు అనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని, ఆ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఈ నిరసనలు స్పందించి గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ క్యాంప్ ఆఫీస్ వద్ద కూటమి నాయకులతో డ్రైవర్స్ కాలనీ వాసులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ జగ్గంపేట డ్రైవర్స్ కాలనీలో పట్టాలు రద్దు చేయమని, మీకు ఎటువంటి భయము వద్దని, అపోహాలు నమ్మవద్దని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల వైపు ఉండి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తారన్నారు. ఈ విషయంపై కర్ణాకుల మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకులు ఈ మాటలు చెప్పడం చాలా ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అలాగే డ్రైవర్స్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకు, మొదలగు మౌలిక వసతులు కల్పించి, వారి అభివృద్ధికి తోడ్పడతారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.సతీష్, డ్రైవర్స్ కాలనీ వాసులు బాబ్జి, మణికుమారి, తాతాజీ, బోరా సత్తిబాబు, రాజు, కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వై వి సుబ్బారెడ్డిని కలిసిన ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రియల్ 09:**రాజ్య సభ్యులు వై.వి సుబ్బారెడ్డిని తాడేపల్లి ఆయన నివాసంలోని నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# వైభవంగా శ్రీ కేశవ, పట్టాభిరామస్వామివారి పునః ప్రతిష్ఠా మహోత్సవాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 9 :** కాకినాడ జిల్లా పెద్దాపురం మండల పరిధిలోని కట్టమూరు గ్రామం భక్తి సాగరంలో ఓలలాడుతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీదేవీ, భూదేవీ సమేత కేశవస్వామి, శ్రీ సీతా లక్ష్మణ, భరత, శతృఘ్న, హనుమత్ సమేత పట్టాభిరామ స్వామి వార్ల విగ్రహ, శిఖర, జీవధ్వజ పునః ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం అత్యంత వేదోక్తంగా, మంగళప్రదంగా ప్రారంభమయ్యాయి. గురువారం వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్విఘ్న సమాప్తి కొరకు ప్రతిష్ఠా సంకల్పంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ?విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, ఋత్విక్ వరణలు, దీక్షాధారణ అకల్మష హోమాలతో ఆలయ ప్రాంగణం పునీతమైంది. అనంతరం చతుర్వేద స్వస్తి వాచనం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వినియోగం గావించారు. సాయంత్రం అంకురార్పణ, వాస్తు శాంతి, నవగ్రహ మండపారాధన, భేరీ తాడనం, ధ్వజారోహణ వంటి శాస్త్రోక్త క్రతువులు వైఖానస ఆగమ పద్ధతిలో అత్యంత నిష్ఠతో నిర్వహించారు. ఈనెల 9 నుంచి 13 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సాగే ఈ పాంచాహ్నిక దీక్షా మహోత్సవాలు శ్రీమాన్ ఆగమ మహదాచార్య ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో బిక్కవోలు కేశవ రామాచార్యుల బ్రహ్మత్వంలో వైభవంగా జరుగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జలధార--జలహారతి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష




**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 9:** జిల్లాలో జలధార--జలహారతి వందరోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన ఇరిగేషన్ పనుల గుర్తింపుపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇరిగేషన్, డ్రైన్స్ విభాగాల అధికారులతో జరిగిన ఈ సమావేశంలో జగ్గంపేట, కాకినాడ రూరల్, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల పరిధిలో జరుగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఏలేరు ఆధునికరణ, సుబ్బారెడ్డి సాగర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి గతంలో చేపట్టిన పనులు, భవిష్యత్ అవసరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలధార--జలహారతి కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణకు పెద్దపీట వేస్తోందన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ కాలువలను బలోపేతం చేసి నీటి వినియోగాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.వివిధ నియోజకవర్గాల పరిధిలో అవసరమైన ఇరిగేషన్ పనులను వెంటనే గుర్తించి, సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏలేరు ఈఈ శేషగిరిరావు, డ్రైన్స్ ఈఈ కిషోర్, పీఐపీఎల్ఎంసీ తుని ఎస్ఈ ఏసుబాబు, ధవళేశ్వరం ఐఎస్ఎల్ఎంసీ-2 ఈఈ రాజేశ్వరరావు, పోలవరం ఎల్ఎంసీ ఈఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

